దావోస్‌లో జరుగుతున్న డబ్ల్యూఈఎఫ్ సదస్సులో పలువురు కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రాష్ట్రంలో 'యూనిలివర్' పెట్టుబడి

కామారెడ్డిలో పామాయిల్, సీసా మూతల యూనిట్ల ఏర్పాటు

ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ

హైదరాబాద్, జనవరి 21 (నమస్తే తెలంగాణ): ప్రముఖ ఎఫ్‌ఎంసీజీ కంపెనీ 'యూనిలివర్' తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ, రిఫైనింగ్ యూనిట్‌తో పాటు బాటిల్ క్యాప్‌ల (సీసా మూతల) తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ వాణిజ్య వేదిక (డబ్ల్యూఈఎఫ్) సదస్సు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచ ప్రఖ్యాతి పేరొందిన 'యూనిలివర్' మన దేశంలో హిందుస్థాన్ యూనిలివర్ పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్న విషయం తెలిసిందే. 'యూనిలివర్' గ్లోబల్ సీఈవో హీన్ షూమేకర్‌తోపాటు ఆ కంపెనీ చీఫ్ సప్లైచైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి జరిపిన చర్చల అనంతరం ఈ ఒప్పందం ఖరారైనట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

స్కైరూట్ రూ.500 కోట్ల పెట్టుబడి

డబ్ల్యూఈఎఫ్ సదస్సులో పాల్గొంటున్న సీఎం రేవంత్‌రెడ్డి బృందం మంగళవారం తెలంగాణ పెవిలియన్‌లో వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటుకు 'స్కైరూట్' కంపెనీ ముందుకొచ్చింది. రూ.500 కోట్ల పెట్టుబడితో ఈ యూనిట్‌ను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నది. సప్లయ్ చైన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్నోవేషన్ రంగాల్లో ఖ్యాతి పొందిన 'ఎజిలిటీ లాజిస్టిక్స్' కంపెనీ వైఎస్ చైర్మన్ తారెక్ సుల్తాన్‌తో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు.

ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్!

పరిచయం చేసే యోచనలో సెబీ ● గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టడానికే

ముంబై, జనవరి 21: గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సెబీ ఏం చేప్తున్నదంటే..

ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్దని ఆలోచించామని బచ్ చెప్తున్నారు. ఐపీవోలో షేర్ల కేటాయింపు జరిగిందంటే అది లీగలేనని, వాటిని అమ్ముకునే హక్కు కొన్నవారికి ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌కు అనుమతిచ్చే దిశగా వెళ్తున్నట్టు తెలిపారు.

మార్కెట్‌కు ట్రంప్ సెగ

నష్టాలకు ప్రధాన కారణాలు

- అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
- వాణిజ్య యుద్ధం దిశగా ట్రంప్ అడుగులు
- అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం
- భారత్ నుంచి తరలిపోతున్న విదేశీ సంస్థాగత పెట్టుబడులు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం

ముంబై, జనవరి 21: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. ఉదయం ఆరంభంలో లాభాల్లో కదలాడినా.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,235.08 పాయింట్లు లేదా 1.60 శాతం కోల్పోయి 75,838.36 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 1,431.57 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ సూచీ నిఫ్టీ కూడా 320.10 పాయింట్లు లేదా 1.37 శాతం దిగజారి 23,024.65 వద్ద స్థిరపడింది. గత ఏడాది జూన్ 6 తర్వాత ఈ స్థాయికి సూచీ రావడం ఇదే తొలిసారి. కాగా, ఇంట్రా-డేలో నైతే 367.90 పాయింట్లు పతనమైంది.

ఇదీ సంగతి..

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ఒక్కసారిగా దెబ్బతీశాయి. అగ్రరాజ్య రక్షణాత్మక ధోరణులతో ఇతర దేశాల ఆర్థికావకాశాలు క్షీణిస్తాయన్న భయాందోళనలు మదుపరుల్లోనూ చెలరేగాయి. ఫలితంగా స్టాక్ మార్కెట్లలో అలజడి చోటుచేసుకున్నది. నిజానికి ఎన్నికల ప్రచారంలోనే పొరుగు దేశాల నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై సుంకాలను 10 నుంచి 20 శాతం విధిస్తామని, చైనా నుంచి వస్తున్నవాటికైతే టారిఫ్‌లు 60 శాతంగా ఉంటాయని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ ట్రంప్.. సుంకాల సమరానికి కాలు దువ్విన సంగతి విదితమే. ఈ క్రమంలో ఇప్పుడూ అదే సంకేతాలు వస్తున్నాయి. వచ్చే నెల మొదలు కెనడా, మెక్సికోల నుంచి జరిగే దిగుమతులపై దాదాపు 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఆ రెండు దేశాల నుంచి అమెరికాలోకి పెద్ద ఎత్తున అక్రమ వలసలు జరుగుతున్నాయని, నార్కోటిక్స్ వస్తున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. వీటిని అరికట్టేందుకే సుంకాలను పెంచాలని చూస్తున్నట్టు చెప్పారు. ముమ్ముందు ఇతర దేశాలపైనా ట్రంప్ ఇదే దుందుడుకు వైఖరి ఉంటుందన్న అంచనాలొస్తున్నాయి.

రంగాలవారీగా..

రియల్టీ రంగ షేర్లు గరిష్ఠంగా 4.22 శాతం నష్టపోయాయి. కన్జ్యూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికం 2.52 శాతం చొప్పున తగ్గాయి. జొమాటో షేర్ విలువ అత్యధికంగా 10.92 శాతం పడిపోగా.. ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లూ పతనమయ్యాయి. ఇక ఆసియా మార్కెట్లలో జపాన్, హాంకాంగ్ సూచీలు లాభపడగా.. చైనా, దక్షిణ కొరియా ఇండెక్స్‌లు నష్టపోయాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపరులు ఒక్కరోజే రూ.5,920 కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నట్టు స్టాక్ ఎక్స్చేంజ్ గణాంకాలు చెప్తున్నాయి.

మార్కెట్ విలువ డౌన్

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో ఆయా కంపెనీల మార్కెట్ విలువ కూడా అదే రీతిలో క్షీణించింది. ఈ ఒక్కరోజే మదుపరుల సంపద ట్రిలియన్ డాలర్లకు పరిమితమైంది. బీఎస్ఈలో మొత్తం 4,088 షేర్లు ట్రేడ్ అవగా, 2,881 షేర్లు నష్టపోయాయి. మిడ్ క్యాప్ 2 శాతం, స్మాల్ క్యాప్ 1.94 శాతం చొప్పున నిరాశపర్చాయి.

రూ.7.52 లక్షల కోట్లు ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ. 7,52,520.34 కోట్లు తరిగిపోయి రూ.4,24,07, 205.81 కోట్లు లేదా 4.90

బ్రాండ్లలో మేటి.. భారతీయ ఐటీ

అత్యంత విలువైన సంస్థల్లో టీసీఎస్, ఇన్ఫీ, హెచ్‌సీఎల్

బ్రాండ్ ఫైనాన్స్ తాజా నివేదికలో వెల్లడి



న్యూఢిల్లీ, జనవరి 21: దేశీయ ఐటీ దిగ్గజాలు అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తాచాటాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత విలువైన సంస్థల జాబితాలో ఐదు సంస్థలు చోటు దక్కించుకున్నాయి. వీటిలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రాలు ఉన్నాయని బ్రాండ్ ఫైనాన్స్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా టాప్-10 విలువైన సంస్థల్లో అమెరికా ఎప్పటిలాగే 40 శాతంతో తొలిస్థానంలో నిలిచింది. 36 శాతం వాటాతో భారత్ ఆ తర్వాతి స్థానంలో నిలిచినట్లు వెల్లడించింది. యూఎస్ టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్ వరుసగా ఏడోసారి అత్యంత విలువైన సంస్థగా తన స్థానాన్ని కొనసాగించింది. దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 21.3 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువ(11 శాతం ఎగబాకింది)తో రెండో స్థానం దక్కించుకున్నది. వరుసగా నాలుగోసారి ఈ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. మరోవైపు, 2025లో అత్యంతవేగవంతమైన ఐటీ సర్వీసుల బ్రాండ్‌గా హెచ్‌సీఎల్ టెక్నాలజీ అవతరించిందని పేర్కొంది. గడిచిన ఐదేండ్లుగా తొలిస్థానంలో ఉన్న ఇన్ఫోసిస్‌ను వెనక్కినెట్టి హెచ్‌సీఎల్ ఈ స్థానాన్ని దక్కించుకున్నదని బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మొత్తం ఐటీ విలువల్లో 36 శాతం వాటాతో భారత్ రెండోస్థానంలో కొనసాగుతున్నది. గత కొన్నేండ్లుగా నిరాశాజనక పనితీరు కనబరిచిన అమెరికా మార్కెట్ తిరిగి పుంజుకోవడం దేశీయ ఐటీ సంస్థలకు కలిసొచ్చిందని, ముఖ్యంగా నూతన ఆర్డర్లు రావడంతో దేశీయ ఐటీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. మూడోస్థానంలో నిలిచిన ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 15 శాతం ఎగబాకి 16.3 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఇదే స్థానంలో కొనసాగడం వరుసగా నాలుగోసారి. ఇన్ఫోసిస్ సీఈవో పరేఖ్ నాయకత్వంలో సంస్థ అన్ని విభాగాల్లో రాణిస్తున్నదని, పనితీరు మెరుగుపడటంతోపాటు ఇన్నోవేషన్‌లో దూసుకుపోతున్నదని పేర్కొంది. అలాగే హెచ్‌సీఎల్ టెక్నాలజీ బ్రాండ్ విలువ 17 శాతం ఎగబాకి 8.9 బిలియన్ డాలర్లకు చేరుకోగా, విప్రో విలువ 6 బిలియన్ డాలర్లుకాగా, టెక్ మహీంద్రా కూడా టాప్-10లో చోటు దక్కించుకున్నాయి. అలాగే టాప్-25 గ్లోబల్ ర్యాంకింగ్ సంస్థల్లో తొలిసారిగా హెక్సావేర్ టెక్నాలజీ ప్రవేశించింది.

హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ

హైదరాబాద్, జనవరి 21: హెచ్‌సీఎల్ టెక్నాలజీ..హైదరాబాద్‌లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. హై-టెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 5 వేల మంది కూర్చోవడానికి వీలుంటుందన్నారు.

విప్రో కన్జ్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్

హైదరాబాద్, జనవరి 21: విప్రో అనుబంధ సంస్థయైన విప్రో కన్జ్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థ..హైదరాబాద్‌లో ఐవోటీ ఆధారిత ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలో అత్యాధునిక లైటింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు, దేశంలో ఇది రెండో సెంటర్‌ని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ తెలిపారు.

వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించిన విదేశీయులు

ఆరాధన ఆయుర్వేద వెల్‌నెస్ సెంటర్‌లో విదేశీయులు

ఖైరతాబాద్, జనవరి, 21: పట్టణంలోని మాంజ్రి సమీపాన గల ఆరాధన ఆయుర్వేద వెల్‌నెస్ సెంటర్‌ను మంగళవారం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు చెందిన విదేశీయులు సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఆరాధన ఆయుర్వేద వెల్‌నెస్ సెంటర్ వైద్యులు రాజారెడ్డి, తదితరులున్నారు.

ఆదివాసీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, శివారెడ్డి

నేరడిగొండ, జనవరి 21 : మండలంలోని రోల్‌మామడ గ్రామంలో సహాయ ఆదివాసీ యూత్ ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులకు టాస్ వేసి పోటీలను మండల కన్వినర్ అల్లూరి శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు కరణ్‌సింగ్, గులాబ్ సింగ్, శ్యాంరెడ్డి, అనిల్, మణిరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గతుకుల రోడ్డుపై ప్రయాణమెలా..?

కూచన్‌పెల్లికి వెళ్లే గతుకుల రోడ్డు ఇదే

సోన్, జనవరి 21 : సోన్ మండలంలోని కూచన్‌పెల్లి గ్రామానికి గతుకుల రోడ్డుపై ప్రయాణమంటేనే వాహనదారులు జంకాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామ స్వాగత తోరణం నుంచి గ్రామం వరకు ఆర్‌అండ్‌బీశాఖ అధికారులు వేసిన రోడ్డుపై గతుకులు, గుంతలు ఏర్పడటంతో ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. ఈ రోడ్డుపై ఇప్పటికే చాలామంది వాహనదారులు పలుమార్లు కిందపడి గాయలపాలయ్యారన్నారు. వెంటనే ఈ రోడ్డుకు మరమ్మతులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనమందించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ఉట్నూర్ రూరల్, జనవరి 21: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్‌తో కలిసి మండలంలోని లాల్‌టెక్డిలోగల ప్రభుత్వ గిరిజన గురుకుల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, డార్మెంటరీ, సరుకుల స్టోర్ రూంను పరిశీలించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పోషకాహారంతోపాటు మంచి విద్యనందించాలని, సరైన వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇక్కడ అధికారులు, కళాశాల సిబ్బంది ఉన్నారు.

పీఎస్‌బీపై రైతులకు అవగాహన

దస్తురాబాద్,జనవరి21 : జాతీయ ఆహారం భద్రతా మిషన్ పథకంలో భాగంగా మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో ప్రదర్శించి రైతులకు భాస్వరంను కరిగించే బాక్టీరియా(పీఎస్‌బీ)పై మండల వ్యవసాయ అధికారి మానస అవగాహన కల్పించారు.ఈ సందర్భాంగా పీఎస్‌బీ వాడకంతో కల్గే లాభాలను రైతులకు వివరించారు.ఇది అన్ని పంటలకు వాడకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో తిరుపతి,ఏపీయం గంగాధర్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషా నైపుణ్యం తప్పనిసరి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఈవో

నిర్మల్ చైన్‌గేట్, జనవరి,21: ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష నైపుణ్యాలు తప్పనిసరయ్యాయని, జిల్లాలో ఇంగ్లిష్ భాషాభివృద్ధికి ఎల్టా చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా విద్యాధికారి రామారావు పేర్కొన్నారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కడార్ల రవీంద్ర అధ్యక్షతన జిల్లాస్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్ రాత పరీక్ష, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోటీలో విజేతలుగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ జీ సుభాష్, డాక్టర్ అఖిలేష్ కుమార్ సింగ్, గంగన్న, డేవిడ్, ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ భూమన్న యాదవ్, ఆర్థిక కార్యదర్శి రతన్‌కుమార్, జిల్లా బాధ్యులు వేణుగోపాల్, రామ్‌మోహన్, ఇర్ఫాన్ షేక్, లక్ష్మిపతి, సంధ్యారాణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న నిర్మల్ పోలీసులు

నిర్మల్ అర్బన్, జనవరి 21 : మతిస్థిమితం లేని ఓ మహిళకు నిర్మల్ పోలీసులు అండగా నిలిచారు. నిర్మల్ బస్టాండ్ ప్రాంతం లో ఓ మహిళ నగ్నంగా తిరుగుతున్న విషయాన్ని భరోసా సెంటర్‌కు సమాచారమిచ్చారు. భరోసా మహిళా ఇన్‌చార్జి ఎస్ఐ సు మాంజలి మహిళను వెతికి పట్టుకొని బట్టలు కొనిచ్చి మానవత్వం చాటుకున్నారు. అనంతరం ఆమెను సఖీ సెంటర్ కు తరలించారు. ఎస్పీ జానకి షర్మిల షీటీం సిబ్బంది రాధిక,రజిత, భ రోసా ఏఎన్ఎం స్వప్న,కౌన్సిలర్ జ్యోతిని అభినందించారు.

చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న చైర్మన్

చేనేత వస్త్రాలను ఆదరించాలి

● **మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్**

నిర్మల్ అర్బన్, జనవరి 21 : చేనేత వస్త్రాలను ప్రతీ ఒక్కరు ఆదరించాలని నిర్మల్ మున్సిపల్ గంజ్రత్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని ఎమ్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కళాభారతి చేనేత హస్త కళా మేలాను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..చేనేత రంగానికి ఊతం ఇచ్చేందుకు ప్రతీ ఒక్కరు చేనేత వస్త్రాలను దరించి ఆరంగాన్ని ముందుకుతీసుకెల్లాలన్నారు.ఈవస్త్ర ప్రదర్శనలో పోచంపల్లి, మంగలగిరి, గద్వాల్, జైపూర్, మధ్యప్రదేష్, బెంగాలీ వస్త్రాలు,కొండపల్లి, ఏటికొప్పాక, బొమ్మలు, తయారీ దరకే విక్రయించడం జరుగుతుందని వచ్చే నెల 10వ తేదీ వరకు వస్త్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నిర్వహకులు కిషోర్, సత్యనారాయణ తదితరులున్నారు.

WATCH & ENJOY RELOADED VERSION IN THEATRES

మల్టిప్లెక్స్ టికెట్ ధర : ~~295~~/- 150/-, ~~350~~/- 200/-

సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI MOVIE MAKERS కిమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned

MYTHRI MOVIE MAKERS రాజధాని 70- దిల్‌సుఖ్‌నగర్ 10.30,2.30,6.30,10.30

PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ

PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX BANJARA HILLS అశోక ఎ/సి - వై.జంక్షన్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis NANAKRAM GUDA లూలూ మాల్ - కూకట్‌పల్లి

Cinépolis VALKAJERI CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis DSL-Uppal డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMB ఎఎంఆర్ - మౌలాలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME శ్రీటిపమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్లైమాల్ - సనత్‌నగర్

ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN పివిపేస్ట్‌వర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్-నారపల్లి
ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
MOVIETIME యస్ఎల్‌బి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

పివిఆర్‌యస్2 - వరంగల్
జెమినీ ఎ/సి - వరంగల్
MYTHRI MOVIE MAKERS శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
MYTHRI MOVIE MAKERS కెపియస్ (అధిక్ష) - ఖమ్మం 11.00AM
స్టియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
శ్రీసాయిరాం ఎ/సి - ఖమ్మం
MYTHRI MOVIE MAKERS వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్

పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
శ్రీనివాస ఎ/సి- జగిత్యాల
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
శాంతి 70 ఎ/సి - మరిపెడ
రంగ ఎ/సి - కోదాడ
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి

హిందీ వెర్షన్

Cinépolis MANTRA HALL మంత్రామాల్ - అత్తాపూర్
INOX LIVE THE MOVIE M.P.MALL - KACHIGUDA ఎం.పి.మాల్ - కాచిగూడ
Cinépolis SUDA SHALIBANDA సుధ - శాలిబండ
INOX LIVE THE MOVIE BANJARA HILLS ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX LIVE THE MOVIE M.P.MALL - KACHIGUDA సత్వనెక్లిస్ మాల్ట్ ఎ/సి - కవాడిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP